జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక :337 సోమవారం 10-8-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/

వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం లేదు

నిరుద్యోగమే అతిపెద్ద సవాల్

- డిగ్రీహోల్డర్లకు ఉద్యోగాలు లేవు
- ఈ-20 పెట్రోల్‌పైనా దృష్టి పెడతాం
- రాజకీయాలకు అతీతంగా పనిచేస్తాం
- జాతీయ మీడియా ఇంటర్వ్యూలో సీజేపీ చీఫ్ దీపక్

02

నిరుద్యోగమే దేశం ముందున్న అతిపెద్ద సవాలని, వ్యవస్థలపై ప్రజల విశ్వాసం క్రమంగా దెబ్బతింటోందని సీపీఐ(ఎంఎల్) నేత అభిజిత్ దీప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కొరత, నియామకాల్లో అక్రమాలు, విద్యా వ్యవస్థలో లోపాలపై యువతలో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై దేశవ్యాప్తంగా ఒత్తిడి ఉద్యమంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

తమిళనాడు విద్యార్థికి 3.5 కోట్ల స్కాలర్‌షిప్

- 13 ఏళ్ల నుంచే అమెరికా చదువులపై దృష్టి
- పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకున్న తమిళనాడు విద్యార్థి
- చదువు, వసతి ఖర్చులన్నీ స్కాలర్‌షిప్‌తోనే
- స్కిల్స్‌తో మెప్పించి అరుదైన అవకాశం దక్కించుకున్న యువకుడు
- ఈరోడ్ విద్యార్థి ఘనతకు ప్రశంసలు
- నాలుగేళ్ల అండర్‌గ్రాడ్యుయేషన్‌కు పూర్తి ఆర్థిక సాయం

02

పెద్దికి కేసీఆర్ అపూర్వ నివాళి

- నల్లబెల్లికి వచ్చి.. బాధిత కుటుంబానికి ఆత్మీయ భరోసా ఇచ్చిన అధినేత
- రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- దారి పొడవునా అఖండ అభివాదం తెలిపిన ప్రజలు

వరంగల్,

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయలుదేరుతున్నారనే విషయం తెలిసి రా ష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వరంగల్ జిల్లాకు పోటెత్తారు. మరోవైపు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి కేసీఆర్ కాన్వాయి బయలుదేరి హైదరాబాద్ -- భూపాలపట్నం జాతీయ రహదారిపైకి (భువనగిరి దగ్గర) చేరుకొని అక్కడి నుంచి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లికి చేరుకునే వరకు జనగామ, హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లాల దారులకు ఇరువైపులా ఎక్కడ చూసినా జనసందోహ మే.వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలే కాకుండా సాధారణ ప్రజలు రోడ్లకు ఇరువైపులా నిలబడి కారులో కేసీఆర్ కనిపించగానే ఉద్యమస్ఫూర్తిని

-మిగతా 2 లో

బోనమెత్తిన భాగ్యనగరం

భక్తజన సంద్రంగా మారిన లాల్‌దర్వాజా

- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా, పొన్నం
- నగరమంతా డప్పుల మోతలతో సందడే సందడి
- మొక్కులు చెల్లించుకున్న లక్షలాది భక్తులు
- అమ్మవారిని దర్శించుకున్న అన్ని పార్టీల నేతలు

హైదరాబాద్ :

భాగ్యనగరం బోనమెత్తింది. ఆషాఢ బోనాల సందర్భంగా ఓల్డ్ సిటీ లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయంతో పాటు నగరవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడా యి నిన్న ఆదివారం ఉదయం 4.30 గంటల నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఆలయం తరఫున అమ్మవారికి తొలిబోనాన్ని సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు . అమ్మవారిని పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు . అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని మంత్రి శ్రీధర్‌బాబు దర్శించుకున్నారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు.

-మిగతా 2 లో



ఈ-20తో ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం..

- మాజీ సీఎం కేజ్రీవాల్ విమర్శలు

02



హెర్ముజ్‌ను తెరిచే ప్రసక్తే లేదు..

- ఇరాన్ స్పష్టీకరణ

02

జెన్జీకి బలయ్యాను

- వారిని కొందరు తప్పుదారి పట్టించారు
- వారితో నాకెలాంటి సమస్య లేదు
- మంత్రి పదవి ముఖ్యం కాదు
- తగ్గేదే లే.. మళ్లీ వస్తాను
- ఒడిశాలో కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలు

02

పెళ్లయిన ఏడేళ్లలోపే వేధింపులవల్ల మహిళ మరణిస్తే వరకట్న హత్యే..!



02

- ఏడేళ్లలోపు మహిళ మృతిపై అలహాబాద్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- ప్రత్యక్ష ప్రమేయానికి ప్రత్యేక సాక్ష్యాలు అవసరం లేదన్న స్పష్టీకరణ
- వరకట్న హత్య కేసులో భర్త శిక్షను తగ్గించిన న్యాయస్థానం
- యావజ్జీవం నుంచి పదేళ్ల కఠిన కారాగారానికి మార్పు
- అసహజ మరణం జరిగినట్లు కోర్టు నిర్ధారణ
- జీవిత ఖైదుకు తగిన కారణాలు వివరించలేదన్న హైకోర్టు
- అరుదైన సందర్భాల్లోనే యావజ్జీవ శిక్ష విధించాలని సూచన

60 లక్షల ఓట్లు గల్లంతేనా?

మొత్తం ఓటర్లు 3,38,26,448 మంది

- ఫారాలు అందజేయని వారు 73,95,954
- హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కనిష్ట నమోదు
- 90 శాతం మార్కు దాటిన జిల్లాలు మెదక్, యాదాద్రి, జనగాం
- తెలంగాణలో 20 శాతానికిపైగా తగ్గే అవకాశం
- 'సర్' ప్రక్రియకు నేడే చివరి రోజు

హైదరాబాద్ :

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) దెబ్బకు రాష్ట్రంలో దాదాపు 60 లక్షలకు పైగా ఓట్లకు గండి పడే అవకాశం ఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ నెల 9 వరకు 78.14 శాతం మంది ఓటర్లు ఓటరు నమోదు ఫారాలను పూరించి బూత్‌లెవల్ ఆఫీసర్(బీఎల్ఓ)లకు అందజేశారు. ఇంకా 21.86 శాతం మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి ఎన్నికల సంఘానికి అందజేయా ల్సి ఉంది. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ 100 శాతం సర్ ప్రక్రియ పూర్తి కాలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అత్యల్పంగా నమోదైంది. సర్ ఫారాల అందజేతకు నేడే చివరి

-మిగతా 2 లో

పోలీస్‌శాఖలో సంస్కరణలు

- త్వరలో 'టీఎంఆర్ఎస్ బ్యూరో, టీ-సేఫ్' నూతన సంస్థల ఏర్పాటు
- సైబర్ నేరాలతో రూ.1,750 కోట్ల నష్టం
- వరంగల్ జ్ఞాపకాలు మరిచిపోలేనివి : డీజీపీ సీవీ ఆనంద్
- వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష

వరంగల్

పోలీస్‌శాఖ ప్రస్తుతం సంస్కరణల దశలో ఉందని, త్వరలోనే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో (టీఎంఆర్ఎస్)తో పాటు ఫుడ్ అడల్టరేషన్ అండ్ డ్రగ్స్ కంట్రోల్‌ను రెండింటినీ కలిపి టీ-సేఫ్ అనే సంస్థను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటీ)లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబాలతోనూ ఆత్మీయ సమ్మేళనం

-మిగతా 2 లో



తెలుగు రాష్ట్రాలలో 3 రోజులు వర్షాలే వర్షాలు

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం
- పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది
- ఏపీలోని ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ తో పాటు తెలంగాణలోనూ వర్ష సూచన
- పలు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం

అమరావతి :

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు, వాతావరణ పరిస్థితులపై వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. నిన్నటి, ఉత్తర ఒడిశా -- దాన్ని ఆనుకుని ఉన్న ఝార్ఖండ్‌పై ఏర్పడిన అల్పపీడన ప్రాంతం, ఆగస్టు 9, 2026 ఉదయం 0830 గంటలకు ఈశాన్య మధ్యప్రదేశ్, దాన్ని ఆనుకుని ఉన్న ఛత్తీస్‌గఢ్‌పై

-మిగతా 2 లో

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

తమిళనాడు విద్యార్థికి 3.5 కోట్ల స్కాలర్‌షిప్

-13 ఏళ్ల నుంచే అమెరికా చదువులపై దృష్టి
-పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకున్న తమిళనాడు విద్యార్థి
-చదువు, వసతి ఖర్చులన్నీ స్కాలర్‌షిప్‌తోనే
-స్కిల్స్‌తో మెప్పించి అరుదైన అవకాశం దక్కించుకున్న యువకుడు
-ఈరోడ్ విద్యార్థి ఘనతకు ప్రశంసలు
-నాలుగేళ్ల అండర్‌గ్రాడ్యుయేషన్‌కు పూర్తి ఆర్థిక సాయం

చెన్నై

అమెరికాలో చదువుకోవాలనే కల ఎంతో మందికి ఉంటుంది. కానీ అక్కడ సీటు లభించడమే కష్టతరం అనుకుంటే.. తమిళనాడుకు చెందిన ప్రణవ్ మాత్రం ఏకంగా రూ.3.55 కోట్ల ఉచిత స్కాలర్‌షిప్ పొందారు. అది కూడా యూఎస్‌లోని ప్రముఖ బ్రౌన్ యూనివర్సిటీలో సీటు దక్కించుకున్నాడు. ఈరోడ్‌కు చెందిన ప్రణవ్‌కు చిన్నప్పటి నుంచే యూఎస్‌లో చదువుకోవాలనే తపన ఉండేది. 13 ఏండ్ల వయసు నుంచే అమెరికా యూనివర్సిటీల నిబంధనలు, ఉచిత స్కాలర్‌షిప్ ఎలా పొందాలో అధ్యయనం చేశాడు. డెక్స్‌టెరిటీ గ్లోబల్ నేషనల్ స్కాలర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో చేరాడు. అక్కడ తన స్కిల్స్ పెంచుకుని బ్రౌన్ యూనివర్సిటీలో సత్తా చాటి రూ.3.55 కోట్ల స్కాలర్ షిప్‌తో సీటు దక్కించుకున్నాడు. నాలుగేండ్ల అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సు చదువుకు, ఉండటానికి ఖర్చులకు కలిపి ఈ మొత్తం కేటాయిస్తారు. అంటే అక్కడ ఖర్చులు సహా ఉచితంగా చదువుకోవచ్చు.ద

ఈ-20తో ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం..

మాజీ సీఎం కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ :

ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ఈ-20పెట్రోల్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ వ్యాప్తంగా వాహనదారుల్లో ఈ-20 పెట్రోల్ మీద ఆందోళన పెరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు పెట్రోల్, డీజిల్ వాహనాలను కొనడం మానేసి సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాలను కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు.దీంతో డీలర్ల వద్ద పెట్రోల్, డీజిల్ వాహనాలు పేరుకుపోతున్నాయని.. ఎక్స్‌లో ఓ నెటిజన్ చేసిన పోస్టుపై కేజ్రీవాల్ స్పందించారు. దేశ ప్రజల్లో ఈ-20 పెట్రోల్‌పై వ్యతిరేకత పెరుగుతున్నదని.. ఇది ఆర్థిక వ్యవస్థకు నష్టం తెచ్చేలా ఉందన్నారు. ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ కావాలని ఆప్ ఎన్నోసార్లు కోరినా.. సరైన సమాధానం రావట్లేదన్నారు. కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు.

హెుర్ముజ్‌ను తెరిచే ప్రసక్తే లేదు..

-ఇరాన్ స్పష్టీకరణ



దుబాయ్,

అమెరికా తన వైఖరిని సరి చేసుకునే వరకు హెుర్ముజ్ జలసంధిని తెరిచే ప్రసక్తే లేదని ఇరాన్‌లోని పొలిట్‌బ్యూరో తరహా వ్యవస్థ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ స్పష్టం చేసింది.కౌన్సిల్ కార్యదర్శి మహ్మద్ బాగేర్ జోల్ఫ్ద్ ప్రకటనలో.. ఇరాన్‌పై దాడులకు శాశ్వతంగా ముగింపు, నష్ట పరిహారం చెల్లింపు, ఆస్తుల విడుదల హామీ ఇచ్చేదాకా హెుర్ముజ్ తెరువబోమన్నారు.

వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం లేదు

-నిరుద్యోగమే అతిపెద్ద సవాల్
-డిగ్రీహోల్డర్లకు ఉద్యోగాలు లేవు
-ఈ-20 పెట్రోల్‌పైనా దృష్టి పెడతాం
-రాజకీయాలకు అతీతంగా పనిచేస్తాం
-జాతీయ మీడియా ఇంటర్వ్యూలో సీజేపీ చీఫ్ దీప్కే

న్యూఢిల్లీ:

నిరుద్యోగ సమస్య తమ ముందు పెద్ద సవాలుగా నిలుస్తోందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం పోయిందని తెలిపారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద నిరసనల సందర్భంగా గుమిగూడిన వారిలో విద్యార్థులు మాత్రమే కాదు.. 25 నుంచి 35 సంవత్సరాల వయస్సు గలవారు కూడా పెద్దసంఖ్యలో ఉన్నారు. చాలా మందికి డిగ్రీలు ఉన్నా ఉద్యోగాలు లేవు. జంతర్ మంతర్ వద్ద ఎక్కువ మంది బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చినవారే. ఆప్రాంతాల యువత సామాజిక ఉన్నతికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల పైనే ఆధారపడ్డారు. వీరు చాలా నిరాశకు గురయ్యారు. వారు మమ్మల్ని అడిగారు.. మీరు సీట్ గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. పీఎస్సీ పరీక్షల గురించి ఎందుకు మాట్లాడటం లేదని. ఈ పరీక్షలు, ప్రభుత్వ నియామకాల్లో అక్రమాలపై దేశవ్యాప్తంగా ఫిర్యాదులు వస్తున్నాయి. విద్య నాణ్యత, దాని ఖర్చు భరించలేని స్థితి పట్ల కూడా ఆగ్రహం ఉందని తెలిపారు.

ఈ-20 మిశ్రమ పెట్రోల్‌పై దృష్టి

సీజేపీ గిగ్ కార్మికుల సమస్యలను కూడా చేపడుతుంది. స్విగ్గీ, జొమాటో కార్మికులు పెద్ద సంఖ్యలో నిరసనకు వచ్చారు. పాశ్చాత్య దేశాలకు గిగ్ వర్క్ అనేది మంచిది. కానీ భారతదేశంలో ఇది కార్మిక దోపిడీ మాత్రమే. వారికి భద్రతా వలయం అవసరం. ఈ-20 మిశ్రమ పెట్రోల్ ఫిర్యాదులపై కూడా మేము దృష్టి పెడతాము అని దీప్కే చెప్పారు.

రాజకీయాలకు అతీతంగా పనిచేస్తాం

న్యాయవ్యవస్థ, రాజకీయాలు, మీడియా, ఎన్నికల సంఘం అన్ని సంస్థలపైనా ప్రజలు నమ్మకం కోల్పోయారు.

మా ఉద్యమానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించింది. ఉద్యమం పెరిగే కొద్దీ ఈ మద్దతు కేవలం విద్య సమస్యలకు మాత్రమే పరిమితం కాలేదు. ఈ సంస్థలపై కూడా ఉంది. కాబట్టి ఈ సంస్థల్లో జవాబుదారీ తనం తీసుకురావాలంటే ప్రజా ఒత్తిడి సమూహం అవసరం. సీజేపీ ప్రస్తుతం రాజకీయ పార్టీగా కాకుండా ఒత్తిడి సమూహంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

తెలుగు రాష్ట్రాలలో 3 రోజులు వర్షాలే వర్షాలు

మొదటి తరువాయి

కేంద్రీకృతమై ఉంది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లేకొద్దీ, సౌత్ నైరుతి దిశగా వంగి ఉంది. దీంతోపాటు ఆంధ్ర ప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయి.వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

ఉత్తర కోస్తాఆంధ్రప్రదేశ్ – యానాం

ఆదివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 –50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 – 50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 –50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

దక్షిణ కోస్తాఆంధ్రప్రదేశ్

ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 –50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

పెద్దికి కేసీఆర్ అపూర్వ నివాళి

మొదటి తరువాయి

చాటారు. ‘జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా సరిహద్దుకు చేరుకోగానే ‘జై తెలంగాణ.. జై కేసీఆర్.. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి’ అనే నినాదాలతోపాటు ‘అమర్ రహే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జోహార్.. పెద్ది సుదర్శన్‌రెడ్డి’ అంటూ జతకలిపారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చేందుకు, నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లికి విచ్చేస్తున్న కేసీఆర్‌కు దారిలో కార్యకర్తలు పెద్ద ఎత్తున సంఘీభావం ప్రకటించారు.



అధినేత ఆత్మీయ భరోసా

పార్టీయే తమ కుటుంబమైన నేపథ్యంలో ఏ కష్టమొచ్చినా ఆదుకుంటున్న పెద్ద దిక కేసీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు దారిపొడవునా అభివందనం చేశాయి. కేసీఆర్‌తో కలిసి పెద్దికి నివాళులర్పించేందుకు రాష్ట్ర వ్యాప్తం గా నాయకులు కార్యకర్తలు నర్సంపేట దిశగా తరలారు. ఈ సందర్భంగా తమ అధినేతతో కలిసి నర్సంపేట నియోజక వర్గ దారులన్నీ నల్లబెల్లి వైపు మళ్లాయి. ఈ సందర్భంగా ‘అధైర్యం వద్దు.. మీకు నేనున్నాను’ అంటూ భరోసా ఇచ్చి ధైర్యం చెప్తూ, దారిలో తన కాన్వాయ్‌ను ఆపుతూ కిందికి దిగి తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన తన కుటుంబ సమాన పార్టీ కార్యకర్తలను కేసీఆర్ అనునయిస్తూ, ధైర్యం నింపుతూ ముం దుకు కదిలారు. జనగామ, ఆలేరు, గూడెప్పాడ్, మల్లంపల్లి సహా పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేసీఆర్ కాన్వాయ్‌పై పూలుచల్లి తమ అభిమానాన్ని చాటుకునే ప్రయత్నం చేసే సందర్భంలో కేసీఆరే స్వయంగా ‘మనం వెళ్లేది పరామర్శకు..ఇలా పూలు చల్లడం సరికాదు’ అని వారించడం గమనార్హం. కాగా, పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పూ లుచల్లి నివాళి అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన అనంతరం ఆయన నల్లబెల్లి నుంచి తిరుగుప్రయాణమయ్యారు. కేసీఆర్ వెంట వచ్చిన మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు సహా పార్టీ శ్రేణులకు హనుమకొండ జిల్లా మడికొండలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

బోనమెత్తిన భాగ్యనగరం

మొదటి తరువాయి

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరతో నగరమంతా ఆధ్యాత్మికశోభ నెలకొంది. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు పట్టువస్త్రాలను సమర్పించారు. కలెక్టర్ ప్రియాంక ఆల దర్శించుకుని అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించారు. ఉదయం నుంచి రాత్రి 10.30 గంటల వరకు అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, చీర, సారె సమర్పణలు చేశారు . సాయంత్రం అమ్మవారి శాంతి కళ్యాణం కార్యక్రమం జరిగింది . “అమ్మవారిని మొదటిసారి దర్శించుకున్నా.

దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రొడక్షన్స్ హౌస్ పేరు భద్రకాళి. ఆయనతో పాటు ఆనంద్ కలిసి ఇక్కడకు వచ్చాను. నాతోపాటు అందరి కోరికలు తీరాలని అమ్మవారిని మొక్కుకున్నా; అందరికీ బోనాల శు భాకాంక్షలు” అని హీరో విజయ్ దేవరకొండ అన్నారు.

అమ్మవారిసేవలో రాజకీయ, సినీ ప్రముఖులు

లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారిని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. మంత్రి సీతక్క, ఎంపీ అనిల్ యాదవ్, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, సింగర్ మంగ్లీ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు

భక్తుల కోసం 6 క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శనం కల్పించారు . బోనం తీసుకొచ్చే వారికి ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటు చేశారు. లాల్ దర్వాజా అమ్మవారి ఆలయ ఆవరణ పద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు, విఐపిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

అంబులెన్స్, వాటర్, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. జోగినిలు ముందస్తు సమాచారం ఇస్తే అసౌకర్యం లేకుండా దర్శనం కల్పించనున్నారు. నేడు సోమవారం రంగం భవిష్యవాణి కార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, భవానీ రథయాత్ర జరగనున్నాయి. ఏటా ఆషాఢమాసంలో బోనాల జాతరతో సింహవాహిని అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల్లో భక్తులు పోటెత్తు తు న్నారు. ఈ ఏడాది కూడా దాదాపు ఐదు లక్షల మంది వచ్చారని అంచనా. ప్రధాన 8 దేవాలయాలతో పాటు లాల్ దర్వాజాలోని మూడు వేల చిన్న దేవాలయాల్లో అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 సిసిటీవీ కెమెరాల పర్యవేక్షణ, 2500 భారీ పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు.

జెన్జీకి బలయ్యాను

-వారిని కొందరు తప్పుదారి పట్టించారు
-వారితో నాకెలాంటి సమస్య లేదు
-మంత్రి పదవి ముఖ్యం కాదు
-తగ్గేదే లే.. మళ్లీ వస్తాను
-ఒడిశాలో కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలు

సంబల్‌పూర్:

జెన్జీకి తాను బలి అయినట్టు మాజీ కేంద్ర విద్యారంగ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లో మాట్లాడుతూ జెన్ జీ మన పిల్లలే. కొంతమంది వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. నాకు వ్యక్తిగతంగా వారితో ఎలాంటి సమస్య లేదు. ప్రతి సంవత్సరం దేశంలో రెండు కోట్ల మంది పిల్లలు పుడుతున్నారు. గత పదేళ్లలో 20 కోట్ల మంది పిల్లలు పుట్టారు. వారికి ఆశలు ఉన్నాయి. వారే భారతదేశాన్ని విశ్వగురువుగా మారుస్తారు అని అన్నారు.

మంత్రి పదవి ముఖ్యం కాదు

మంత్రి పదవి నాకు ముఖ్యం కాదు. నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి జెన్జీ కోరికను అంగీకరించమని కోరాను. పిల్లల ముందు దాన్ని అంగీకరించే అవకాశం ఇవ్వమని చెప్పాను. ఈ విషయంలో నా వ్యక్తిగత గౌరవాన్ని ఎప్పుడూ ప్రమాదంలో పెట్టలేదు. ప్రధానమంత్రి దాన్ని అంగీకరించారు. తరువాత ఆయనే పిల్లల ముందు ఈ విషయం గురించి మాట్లాడారు. నా బాధ్యత కొత్త తరం సంకల్పం ముందు ఏమీ కాదు. దేశ ప్రయోజనం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. కొత్త తరం ఆశలను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. జెన్జీ మనవారే. కొంతమంది వారిని మోసం చేయడానికి ప్రయత్నించారు అని ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. నేను జెన్జీకి బలి అయ్యాను. ఈ సంఘటన జరిగిన విధానాన్ని చూస్తే కొంతమంది కొత్త తరం పిల్లలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని అనిపించింది అని మాజీ కేంద్ర మంత్రి అన్నారు.

మడమ తిప్పను.. మళ్లీ వస్తా

ధర్మేంద్ర ప్రధాన్ వెనక్కి వెళ్లు అని బిజేడీ కార్యకర్తలు నినాదాలు చేసిన సందర్భంలో నేను రైతు కొడుకుని. నన్ను వెనక్కి వెళ్లమని చెప్పినా నేను తిరిగి వస్తాను. నవీన్ బాబు నన్ను ఒడిశా ప్రజలకు అవమానకరమైన వ్యక్తిగా చెబుతున్నారు. నేను ఒడిశా ప్రజలకు అవమానకరమైన పని ఏదైనా చేశానా? అని సభికులను ప్రశ్నించారు. నేను రాష్ట్ర గౌరవాన్ని ఎప్పటికీ దెబ్బతీయను అని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

60 లక్షల ఓట్లు గల్లంతేనా?

మొదటి తరువాయి

రోజు కావడంతో భారీ ఎత్తున ఓటర్ల కోత తథ్యమని భావిస్తున్నారు. ?రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు 100 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను ఎన్నికల సంఘం గత నెల14 వరకు అందజేసింది. ఆగస్టు 3 వరకు ప్రక్రియను పూర్తి చేయాలని నిర్దేశించినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫారాల అందజేత పూర్తి కాకపోవడంతో ఎన్నికల సంఘం గడువును ఆగస్టు 10 వరకు పొడిగించింది. గడువు పొడిగించినా 21 శాతానికి పైగా ఓటర్లు తమ ఓటరు నమోదు ఫారాలను అందజేయడంలో విఫలమయ్యారు. గడువుకు ఒక రోజు ముందు వరకు (ఆగస్టు9) 2,64,30,494 ఓటర్లు (78.14 శాతం) ఓటరు నమోదు ఫారాలను పూరించి బూత్‌లెవర్ ఆఫీసర్(బీఎల్ఓ)లకు అందజేయగా, 73,95,954 శాతం మంది మాత్రం ఇంకా అందజేయాల్సి ఉంది.

అత్యల్పంగా హైదరాబాద్‌లో 58.58 శాతం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం మంది ఓటర్ నమోదు ఫారాలను బీఎల్ఓలకు అందజేశారు. నాలుగు జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా సర్ ప్రక్రియ పూర్తయింది. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 94.30, జనగాం జిల్లాలో 91.69, మేదక్ జిల్లాలో 90.54, సూర్యాపేట జిల్లాలో 90.43 శాతం మంది ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. అపార్ట్‌మెంట్ కల్చర్, తరచూ వలసలు, తప్పుడు చిరునామాల వల్ల గ్రామీణ జిల్లాలతో పోలిస్తే జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లాల్లో ఎన్యుమరేషన్ ఫారాల దాఖలు ఆశించిన స్థాయిలో జరగ లేదని తెలుస్తోంది. ఇండ్లు మారిన వారు ఫారాలు అందుకోలేని సందర్భంలో బీఎల్ఓలు చాలా చోట్ల వారి ఓటును డిలీట్ చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఆధారాలు సమర్పించడంలో ఇబ్బందులు...

ఎన్నికల సంఘం 2002లో నిర్వహించిన సర్‌లో తాము గానీ తమ వారసులు గాని ఓటరుగా నమోదు కాని వారు ఆధారాలు సమర్పించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి చాలా ఏండ్లుగా నివాసం ఉంటున్న వారిలో చాలా మందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్ప ఇతర గుర్తింపు కార్డులు లేవని తెలుస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలతో పాటు కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం పట్టణాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 డ్యాక్యుమెంట్లు లేని వ్యక్తులు కూడా అందుబాటులో ఉన్న వివరాలను సమర్పించవచ్చని ఎన్నికల సంఘం కొంత సడలింపు ఇచ్చింది. ఫారాలు నింపిన ప్రతి ఓటరు ఓటు హక్కుపై నిర్ణయం తీసుకునే ముందు వారికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేస్తుంది. క్షేత్రస్థాయి విచారణ జరిపిన తర్వాతే నిర్ణయం తీసుకుంటుంది. ఓటు తొలగించినా మూడు దశల్లో అప్పిల్ చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. అప్పీలు సమయంలో ఓటర్ తగిన ఆధారాలు సమర్పించాలి. అయినా కొన్ని జిల్లాల్లో ఫారాలు సమర్పించడంతో ఓటర్లు ఆసక్తి చూపడం లేదు.

పెళ్లయిన ఏడేళ్లలోపే వేధింపులవల్ల మహిళ మరణిస్తే వరకట్న హత్యే..!

న్యూఢిల్లీ:

వరకట్నం కోసం వేధించిన ఆధారాలు ఉండి, వివాహమైన ఏడేళ్లలోపే మహిళ మరణిస్తే ఆమె వరకట్న హత్య కు గురైనట్లుగానే పరిగణించవచ్చని అలహాబాద్ హైకోర్టు పేర్కొన్నది. ఇలాంటి సందర్భంలో ఆమె మృతికి భర్త, అత్తింటి వారి ప్రత్యక్ష ప్రమేయం ఉందనడానికి ఎలాంటి సాక్ష్యాలు అవసరంలేదని స్పష్టంచేసింది.వరకట్న హత్య కేసులో సందీప్ సింగ్ హోరా అనే వ్యక్తికి విధించిన జీవిత ఖైదును పదేళ్లకు తగ్గిస్తూ న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. అతని భార్య అత్తగారింట అసహజ మరణానికి గురయ్యారని కోర్టు నిర్ధారించింది. అయితే దోషిగా నిర్ధారించిన భర్తకు జీవిత ఖైదు విధించడానికి గల కారణాలను, పరిస్థితులను దిగువ కోర్టు సహేతుకంగా పేర్కొనలేదని హైకోర్టు జడ్జి అభిప్రాయపడ్డారు. అరుదైన కేసుల్లోనే యావజ్జీవ కఠిన కారాగారాన్ని విధిస్తారని తెలిపారు.



పోలీస్‌శాఖలో సంస్కరణలు

మొదటి తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న బ్యూరోలకు ఇప్పటికే మంజూరైన పోస్టులను బదిలీ చేయనున్నట్టు తెలిపారు. మావోయిజం పూర్తిస్థాయిలో నిర్మూలమైన క్రమంలో గ్రేహౌండ్స్ తదితర విభాగాల్లోని సిబ్బందిని కొత్తగా ఏర్పాటు చేసే విభాగాలకు బదిలీ చేయనున్నట్టు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా సమీక్షను ముగించామని, ఇప్పుడు వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాలను సమీక్షిస్తున్నట్టు చెప్పారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల కోసం టీజీ వీర్ అనే యాప్‌ను ప్రారంభిం చామని అన్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల్లో ఎలాంటి సమస్యలున్నా యాప్‌లో నమోదు చేస్తే పరిష్కరిస్తామని వివరించారు. గతేడాదిలో ప్రజలు దొంగతనాలతో రూ.250 కోట్లు పోగొట్టుకుంటే, సైబర్ క్రైమ్‌తో రూ.1,750 కోట్లు పోగొట్టుకున్నారని తెలిపారు. అధికంగా వ్యాపార వర్గాలే నష్టపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం మాదకద్రవ్యాల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ‘ఈగల్’, సైబర్ నేరాలు, ట్రాఫిక్ సమస్యలు, ఆర్థిక నేరాలను లోతుగా సమీక్షించడానికి జిల్లా పర్యటనలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ విషయాలపై వరంగల్‌లోనూ సమీక్ష నిర్వహించామని, అన్ని విషయా ల్లో వరంగల్ పోలీసు కమిషనరేట్ ముందంజలో ఉందని తెలిపారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

‘నేను ప్రాణాలు కోల్పోయేదాన్ని’.

కాన్వాయ్ దాడిపై మమతా బెనర్జీ

కోల్‌కతా: ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కాన్వాయ్‌పై దాడి జరిగింది. నిరసనకారులు ఆమె వాహనంపై రాళ్లు, చెప్పులు విసరడంతో పాటు బురద చల్లారు. అయితే ఈ దాడిలో తన ప్రాణాలు పోయేవని మమతా బెనర్జీ ఆరోపించారు. (మీఎఫ్ఫు దీఅవతీయవ) బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పోలీస్ కస్టడీలో మరణించిన టీఎంసీ కార్యకర్త బిర్జు కెయోట్ కుటుంబాన్ని కలిసేందుకు మమతా బెనర్జీ శనివారం హలిసహర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఆమెకు నిరసన సెగ

ఎదురైంది. కొంతమంది వ్యక్తులు మమతా బెనర్జీ వాహనాన్ని చుట్టుముట్టారు. ఇటుకలు, రాళ్లతో ఆ వాహనంపై దాడి చేశారు. దానిపై బురద కూడా చల్లారు. ‘దొంగను తరిమికొట్టండి’ అన్న నినాదాలు కూడా వినిపించాయి.కాగా, తన వాహనంపై దాడి తర్వాత మమతా బెనర్జీ మీడియాతో మాట్లాడారు. ఈ దాడిలో తాను ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎదురైందని ఆమె ఆరోపించారు. తనపై ఇటుకలు, రాళ్లు పడి ఉంటే ప్రాణాలు కోల్పోయే దానినని అన్నారు. ‘పోలీసుల ముందే బయటి నుంచి వచ్చిన సంఘవిద్రోహులు నా కారుపై రాళ్లు విసిరారు. నా కారు కిటికీలు మూసి ఉండకపోతే, ఆ ధాటికి నా తల పగిలిపోయేది. నేను చనిపోయి ఉండేదాన్ని. ఇంతటి దాడిని నేను ఎప్పుడూ ఎదుర్కోలేదు. మమ్మల్ని కాపాడటానికి పోలీసులు ఏమీ చేయలేదు. వాళ్లు కేవలం బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తారు’ అని ఆమె ఆరోపించారు. మమతా బెనర్జీ వెంట ఉన్న లోక్‌సభ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా బీజేపీ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

చైనా తూర్పు తీరం అతలాకుతలం..!

దూసుకొస్తున్న డాల్ఫిన్ టైఫూన్..

న్యూఢిల్లి ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
పసిఫిక్ మహాసముద్రం లో ఏర్పడిన అత్యంత తీవ్రమైన ‘డాల్ఫిన్ ’ టైఫూన్ చైనా తూర్పు తీరాన్ని అతలాకుతలం చేస్తోంది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులతో దూసుకొస్తున్న ఈ తుపాను దెబ్బకు దేశ వాణిజ్య రాజధాని షాంఘై సహా పలు ప్రధాన నగరాలు స్తంభించిపోయాయి. చైనా ప్రభుత్వం ఇప్పటికే బ్లూ అలర్ట్ (దీశ్రీబవ శ్రీవతీ) జారీ చేసింది. సహాయక చర్యలను ముమ్మరం చేసింది.తుపాను ప్రభావం షాంఘై, జెజియాంగ్, ఫుజియాన్ ప్రావిన్సులపై తీవ్రంగా పడింది. ముందుజాగ్రత్త చర్యగా షాంఘైలోని హాంకియావో, పుడాంగ్ అంతర్జాతీయ

విమానాశ్రయంలో ఆదివారం నాటికి 1,300 కు పైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. ఇది మొత్తం రాకపోకల్లో 60 శాతానికి సమానం. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు జెజియాంగ్, షాంఘై ఓడరేవులను పూర్తిగా ఖాళీ చేయించడంతోపాటు యాంగ్జీ నదీ పరివాహక ప్రాంతంలో నడిచే పలు రైళ్లు, పడవల సేవలను కూడా నిలిపివేశారు. భారీ వర్షాలు, వరదల ముప్పు పొంచి ఉండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. జెజియాంగ్ ప్రావిన్స్‌లోని తైజౌ నగరం, షాంఘై పరిసర లోతట్టు ప్రాంతాల నుంచి సుమారు 3.90 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తీర ప్రాంతాల్లోని పాఠశాలలు, వ్యాపార సంస్థలు, పర్యాటక కేంద్రాలకు సెలవులు ప్రకటించారు. చైనా తీరాన్ని తాకడానికి ముందే ఈ డాల్ఫిన్ తుపాను జపాన్‌లోని ఒకినావా దీవులు, తైవాన్ ఉత్తర ప్రాంతాల్లో కుండపోత వర్షాలతో బీభత్సం సృష్టించింది. రానున్న రోజుల్లో ప్రభావిత ప్రాంతాల్లో 200 నుంచి 400 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఈ దశాబ్దంలోనే ఇది అత్యంత ప్రమాదకరమైన తుపానుల్లో ఒకటిగా పరిణమించే ప్రమాదం ఉందని చైనా వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఢిల్లీలో రూ.22,000 కోట్ల రైస్ స్కాం..

బీజేపీ ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణ

న్యూఢిల్లి ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. రూ.22,000 కోట్ల విలువైన రైస్ స్కాంకు బీజేపీ ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఆదివారం దీనికి సంబంధించిన ఆరోపణలు చేశారు. పేద ప్రజలకు అందించాల్సిన బియ్యాన్ని, దారి మళ్లించి, భారీ స్కాంకు బీజేపీ సర్కార్ తెరతీసిందని విమర్శించారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. అసోంకు చెందిన ఒక కార్పొరేషన్, ఢిల్లీ ప్రభుత్వం కలిసి ఒక ఒప్పందానికి వచ్చాయి.ప్రభుత్వం, కార్పొరేషన్ కలిసి ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కు ఒక లేఖ రాశాయి. ఢిల్లీలోని పేద ప్రజలకు సరఫరా చేసేందుకు వీలుగా

ప్రతి వారం 31,000 మెట్రిక్ టన్నుల బియ్యం కావాలని కోరింది. అది కూడా మూడేళ్లపాటు ప్రతివారం. ఇక, వారం వారం అందించే ఈ బియ్యం విలువ రూ.143 కోట్లు ఉంటుంది. దీని ప్రకారం.. ప్రతి వారం ఎఫ్‌సీఐ.. ఢిల్లీ ప్రభుత్వం, అసోం కార్పొరేషన్‌లకు ఈ బియ్యాన్ని అందించాలి. అయితే, ఈ బియ్యం పేదలకు చేరడం లేదని సౌరభ్ ఆరోపించారు. బియ్యాన్ని పేదలకు పంపిణీ చేయకుండా హరియాణాలోని ఒక ప్రైవేటు సంస్థకు అందిస్తున్నారు. ఈ సంస్థ నుంచి సంబంధిత వ్యక్తులు ప్రయోజనం పొందుతున్నారు. అంటే, వారానికి రూ.143 కోట్ల విలువైన బియ్యం.. మూడేళ్లపాటు.. మొత్తం కలిపి రూ.22,000 కోట్లు అవుతుందని సౌరభ్ వివరించారు. ఈ భారీ కుంభకోణానికి అసోం కార్పొరేషన్‌తో కలిపి, ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం తెరతీసిందని ఆయన ఆరోపించారు. పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే, ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఢిల్లీలో ప్రస్తుతం రేఖా గుప్తా ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు.. అంతకుముందు ఢిల్లీలో కొనసాగుతున్న ‘సర్’పై కూడా సౌరభ్ సంచలన ఆరోపణలు చేశారు. అనేకమంది అర్హులైన ఓటర్ల పేర్లను సర్ పేరిట తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఢిల్లీలో సీఈవో అశోక్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

బంధువుకు బెయిల్ రావాలని హైకోర్టు
చీఫ్ జస్టిస్ ఫొటోతో క్షుద్రపూజ..

నిందితుల అరెస్ట్

న్యూఢిల్లి ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
చత్తీస్‌గఢ్‌లో విచిత్ర ఘటన జరిగింది. తమ బంధువుకు బెయిల్ రావాలని కోరుకుంటూ నిందితుడి తరఫు వాళ్లు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఫొటోతో క్షుద్రపూజ నిర్వహించారు. ఈ ఘటన చత్తీస్‌గఢ్, బిలాస్‌పూర్ జిల్లా, సిపాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవ్రి గ్రామంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివి. కొద్దిరోజుల క్రితం స్థానికంగా ఉండే ప్రియాన్షు బోలెతోపాటు మరికొందరు కలిసి ఒక వ్యక్తిపై దాడి చేశారు. కత్తితో పొడిచారు. ఈ కేసులో ప్రియాన్షు బోలె, ఇతర నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.వీరిలో కొందరికి బెయిల్ లభించింది. బోలెతోపాటు మిగతా నిందితుల బెయిల్ పిటిషన్ చత్తీస్‌గఢ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో నిందితులకు

బెయిల్ వచ్చేందుకు బోలె బంధువులు క్షుద్రపూజలు నిర్వహించారు. శుక్రవారం, శనివారం రాత్రి బోలె బంధువైన రిషికేష్ కుమార్‌తోపాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి క్షుద్రపూజలు చేశారు. అయితే, ఈ విషయాన్ని గ్రామస్తులు గమనించారు. నిందితులు రాత్రిపూట, ఊరి అవతల ఏదో చేస్తున్నారని గ్రామస్తులు పసిగట్టారు. తర్వాత వారిని అనుసరించారు. అర్ధరాత్రి వారు పూజలు చేస్తుండగా, గ్రామస్తులు వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. వీరిలో రిషికేష్ ఒక్కడే దొరికిపోగా.. మిగతా ముగ్గురు నిందితులు పారిపోయారు. ఈ విషయం గురించి పోలీసులకు సమాచారం అందించారు. క్షుద్రపూజలు నిర్వహిస్తున్న ప్రదేశానికి చేరుకున్న పోలీసులు షాకయ్యారు. ఎందుకంటే అక్కడ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేష్ సిన్హా ఫొటో ఉంది. అలాగే, ప్రధాన నిందితుడు ప్రియాన్షు బోలె, ఈ దాడిలో గాయపడ్డ వ్యక్తి ఫొటో కూడా లభించాయి. వెంటనే ఈ ఫొటోలతోపాటు ఇతర క్షుద్రపూజ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా.. తమ బంధువు బెయిల్ కోసం హైకోర్టు చీఫ్ జస్టిస్ ఫొటోతో క్షుద్రపూజ నిర్వహిస్తున్నామని చెప్పాడు. ఈ కేసుకు సంబంధించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు. ఇలా క్షుద్రపూజలు చేసినంతమాత్రాన బెయిల్ రాదని ఎస్పీ రాజేష్ సింగ్ అన్నారు.

జెన్-జీపై ధర్మేంద్ర వ్యాఖ్యలు అర్థరహితం

-విపక్ష పార్టీల నేతల విమర్శలు

న్యూఢిల్లి ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. ఆయన ఆదివారం మాట్లాడుతూ.. పేపర్ లీకులపై జెన్-జీని తప్పుదోవ పట్టించారనిఅందుకే తాను రాజీనామా చేశానన్నారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ఆయన ఆ పదవిలో ఉన్నారు కాబట్టే విద్యార్థులు జవాబుదారీతనంగా రాజీనామా చేయమని అడిగారని అందులో తప్పుదోవ పట్టించేది ఏముందన్నారు.ఆప్ నేత సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. పేపర్ లీక్ జరిగి 21 మంది విద్యార్థులు చనిపోతే రాజీనామా చేయమనడం తప్పుదోవ పట్టించడం ఎలా అవుతుందని విమర్శించారు. ‘జెన్-జీపై బీజేపీ అబద్ధాలను ఎండగట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం బీజేపీకే అలవాటు’ అని శివసేన (యూటీబీ) నేత అరవింద్ సావంత్ చెప్పారు.

బారామతిలో కూలిన శిక్షణా విమానం..

-అజిత్ పవార్ ప్రమాదం తర్వాత రెండో ఘటన

ముంబై: ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
మహారాష్ట్రలోని పూణే జిల్లాలో బారామతి ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఆదివారం ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన శిక్షణా విమానం కూలిపోయింది. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఏడు నెలల క్రితం బారామతి ఎయిర్‌స్ట్రిప్‌లో విమానం ల్యాండింగ్ సమయంలో జరిగిన ప్రమాదంలో అప్పటి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్‌తో సహా ఐదుగురు మరణించిన తర్వాత తాజాగా ఈ ప్రమాదం జరుగడం విశేషం.కాగా, ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ప్రైవేట్ కంపెనీకి చెందిన శిక్షణా విమానం కూలిందని పోలీస్ అధికారి తెలిపారు. విమానం ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పిందని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపం తలెత్తిందా లేదా మరేవైనా ఇతర సమస్యలు ఉన్నాయా అన్న దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కార్వర్ ఏవియేషన్ కంపెనీకి చెందిన సెస్నా 172 విమానంలో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారని, ఈ ప్రమాదంలో వారు స్వల్పంగా గాయపడినట్లు తెలిపారు. విమానానికి స్వల్ప నష్టం జరిగిందని వివరించారు. మరోవైపు మే 13న బారామతిలో ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన మరో శిక్షణ విమానం కూడా కూలింది. ఈ ప్రమాదంలో కూడా ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదు. బారామతి ఎయిర్‌పోర్ట్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గోజుబావి గ్రామం సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఆ విమానంలో ఒంటరిగా ఉన్న శిక్షణ పొందుతున్న పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.

లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ అనుమానాస్పద మృతి..!

న్యూఢిల్లి ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా కు చెందిన సీనియర్ కమాండర్ ఖారీ సయీద్ అబ్దుల్ అజీజ్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. లష్కరేకు చెందిన ముసుగు సంస్థ జమాత్ ఉద్ దవాలో ఇతడు కీలకపాత్ర పోషిస్తున్నాడు. ప్రార్థనామందిరం ప్రవేశ ద్వారం వద్ద అతడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత కోలుకోలేదు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగానా, లేదా విషప్రయోగం కారణంగా మరణించాడా అనేది కచ్చితంగా తెలియరాలేదు.అబ్దుల్ అజీజ్ జమ్ముశ్మీర్‌లో ప్రవేశించే ఉగ్రవాదులకు సేఫ్‌హౌసలు, ఆర్థిక సాయం, తప్పుడు పత్రాలు సమకూర్చడం వంటివి చేస్తుంటాడు. నీలమ్ వ్యాలీ, ముజఫరాబాద్ మీదుగా ఉగ్రవాదులను పంపుతుంటాడు. ఎన్‌కౌంటర్లలో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలకు ఆర్థిక సాయం సమకూర్చడం కూడా ఇతడి బాధ్యత. ఇటీవల లష్కరేకు చెందిన సభ్యుడు రిజ్వాన్ హనీఫ్ ఓ వీడియో విడుదల చేశాడు. తమ సంస్థకు చెందిన 30 మంది సభ్యులను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఆరోపించాడు. వీరంతా గత నాలుగేళ్లలో పాక్, పీవోకేలో మరణించినట్లు పేర్కొన్నాడు. ఇటువంటి హత్యలు జరుగుతున్నట్లు లష్కరే బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి.

అరామ్‌కో శుద్ధి కేంద్రంపై డ్రోన్లతో దాడి

న్యూఢిల్లి ఆగస్టు9 జర్నలిస్ట్ డైరీ..
సౌదీ అరేబియాలోని కీలక చమురు క్షేత్రంపై మరోసారి జరిగిన దాడి కలకలం రేపింది. సౌదీ అరామ్‌కోకు చెందిన జజాన్ చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్లతో దాడి చేసినట్లు యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. జజాన్ ప్రాంతంలోని అరామ్‌కో కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సౌదీ అధికారులు తెలిపారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి 10వ వార్డు సభ్యుడు పోలే శివకుమార్ మృతి..

యాచారం
(ఆగస్టు 09) జర్నలిస్ట్ డైరీ..
కొత్తపల్లి గ్రామానికి చెందిన 10వ వార్డు సభ్యుడు పోలే శివకుమార్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు, శివకుమార్ మాల్ ప్రాంతం నుంచి తన స్వగ్రామమైన కొత్తపల్లికి వస్తున్న సమయంలో కొత్తపల్లి గేట్ సమీపంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. కొత్తపల్లి వైపు వస్తున్న శివకుమార్‌ను గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడగా, ప్రమాద తీవ్రత కారణంగా అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శివకుమార్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. 10వ వార్డు సభ్యుడిగా శివకుమార్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారని స్థానికులు తెలిపారు. ఆయన ఆకస్మిక మృతి గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. శివకుమార్ మృతిపై పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్నేహితులు, గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

కొత్తపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

యాచారం, ఆగస్టు 09 (జర్నలిస్ట్ డైరీ):
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కొత్తపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ముందుగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పవిత్రాభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. సాయంత్రం వేళ బోనాల ఉత్సవాలు మరింత వైభవంగా కొనసాగాయి. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు తలపై అలంకరించిన బోనాలను ఎత్తుకుని భక్తి పారవశ్యంతో అమ్మవారి దేవాలయానికి చేరుకున్నారు. డప్పు వాయిద్యాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారికి బోనాలను సమర్పించారు. బోనాల సమర్పణ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతం భక్తి సంద్రంలా మారింది.
ఈ కార్యక్రమంలో తొలి బోనాల రాష్ట్ర కన్వీనర్ ఆడాల గణేష్, ఆడాల యాదయ్య, జంగయ్య వెంకటేష్, పెద్ద యాదయ్య, చందు, బుచ్చయ్య, లక్ష్మయ్య, చిన్న యాదయ్య, సిరివెలు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. భక్తుల విశేష స్పందనతో కొత్తపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా, విజయవంతంగా ముగిశాయి

శాకంబరీ అలంకరణలో ప్రత్యంగిరా దేవి..

జర్నలిస్టు డైరీ ఆర్.కె.పురం :
ఆర్కే పురంలోని కుర్తాళం పీఠం శ్రీ వారాహి దశమహావిద్య పరివార సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి మందిరములో పలు రకములైన కూరగాయలు ఆకుకూరలు పండ్లతో శాకంబరీ సేవ జరిగింది. శ్రీ ప్రత్యంగిరా దేవి, శ్రీ వారాహి దేవి మరియు మందిరంలో కొలువై ఉన్న సకల దేవతలు విశేష అలంకరణతో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణమంతా వేల కొలది రంగు రంగుల కూరగాయలతో, పూలతో, పండ్లతో అలంకరణ సేవ జరిగిందని ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఉదయం నుండి విశేష సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని, ఈ సందర్భంగా మహిళలు చే పారాయణులు, అమ్మవారికి మహా నక్షత్ర హారతుల సేవ జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీమతి మునిపల్లె సువర్ణలత, శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, అరుణ, హేమ, దీపిక, పల్లవి తదితరులు పాల్గొన్నారు..

బోనాల పండుగ సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

మాన్సూరాబాద్ ఆగస్టు 09 జర్నలిస్ట్ డైరీ..
మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి. రఘువీర్ రెడ్డి గార్లచే కలిసి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవార్ల దేవాలయాలను సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. దయగల అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి గారు, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు గారు, పోచబోయిన జగదీశ్ యాదవ్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న గారు, BRS పార్టీ నాయకులు, ఆలయ కమిటీ వారు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు అడ్డాగా మారిన ఎన్టీఆర్ నగర్

- ఆ క్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై కెనున మోదు...

జర్నలిస్ట్ డైరీ: ఎల్బీనగర్:
బోనాల సందర్భంగా మద్యం దుకాణాలకు మూగివేయడంతో బెల్స్ దుకాణాలు నిర్వాహకులు ఆదివారం కోరుగా ఆధిక ధరకు మద్యం అమ్మకాలు చేపట్టారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ మార్కెట్ లైన్లో ఆక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఆదివారం ఎలీనగన్ పోలీస్లు ఎన్టీఆర్ నగర్ నివాసి మహాలక్ష్మి కిరాణా దుకాణంపై దాడి చేశారు. ఎటువంటి ఆనుమతి లేకుండా ఆక్రమంగా మద్యం బాటిళ్లను విక్రయిస్తూ కనిపించింది. వెంటనే పోలీసులు వివిధ కంపెనీలకు చెందిన 12 లీటర్లు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు పోలీసులు మహలక్ష్మి నేను నమోదు తీసుకుని దర్యాప్తు శిస్తున్నారు..

బెల్ షాపులకు ఆడంగా మారిన ఎన్టీఆర్ నగర్..
ఎల్బీనగర్ పరిదిలోని ఎన్టీఆర్ నగర్ బెల్ట్ షాపుల నిర్వహణ రోజు రోజుకూ ప్రతియంచుతోంది. ప్రతీ రోజుల రాత్రి సమయంలో ఆక్రమంగా ముపద్యం విక్రయాలు సాగిస్తూన్నారు.

అధికారుల నిర్వక్ష్యం....
బెల్ట్ షాపుల నిర్వాహకులు బహిరంగంగానే మద్యం విక్రయిస్తున్న ఎక్సైజ్ పోలీసులు. ఇతర అధికారలు పట్టించుకోవడం లేదని స్థానికులు మండి పడుతున్నారు. పై స్థాయి అధికారులు ఎప్పుడో ఒక సారి దాడి చేసిన తాత్కాలిక కేసులు నమోదు చేసి వదిలెస్తున్నారు. ఎన్టీఆర్నగర్ ఆక్రమంగా నిర్వహిస్తున్న బెట్టావులకు వెంటనే తొలిగింది. నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

నందిని సిధారెడ్డి సాహిత్య వ్యాస సంకలనం ఆవిష్కరణ

అభినవ పోతన నందిని సిధారెడ్డి: మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 9 జర్నలిస్ట్ డైరీ..
ప్రముఖ కవి డా. నందిని సిధారెడ్డి సాహిత్యంపై రూపొందించిన సమాలోచన వ్యాస సంకలన గ్రంథాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. తెలుగు భాషా చైతన్య సమితి, టీజీఎస్డబ్ల్యుఆర్ మహిళా డిగ్రీ కళాశాల, మహేంద్ర హిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు భాషా చైతన్య సమితి ప్రధాన సంపాదకులు డా. జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, విశ్రాంత ఆచార్యురాలు డా. మృణాళిని తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ మార్పు కోసం ఓపికతో నిరంతరం కృషి చేసిన అరుదైన కవి నందిని సిధారెడ్డి అని కొనియాడారు. వ్యక్తిగత ప్రతిష్ట కంటే సమాజ ప్రతిష్టకు ప్రాధాన్యతనిస్తూ జీవించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. తన సాహిత్య తత్వానికి విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ పురస్కారాలను 2001లో తిరస్కరించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. కర్తృత్వం, వక్తృత్వం, నేతృత్వాన్ని సమన్వయం చేసిన సిధారెడ్డిని 'అభినవ పోతన'గా అభివర్ణించడం అతిశయోక్తి కాదని అన్నారు. డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. "నా ధైర్యం, స్థైర్యం నా ఊరు బందారం అయితే.. నా బలం నా సాహిత్యమే" అని అన్నారు. తన సాహిత్యంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించి, సుమారు 800 పేజీల బృహత్ గ్రంథంగా సంకలనాన్ని వెలువరించిన తెలుగు భాషా చైతన్య సమితి, మహిళా డిగ్రీ కళాశాల, డా. జయప్రకాష్, బడే సాబ్, శ్రీభాష్యం అనురాధ, డా. ఎడ్ల కల్లేశ్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి అంశాన్ని కొత్త కోణంలో దర్శించే దృష్టి సిధారెడ్డి సాహిత్యంలోని ప్రత్యేకత అని అన్నారు. పేదల పక్షాన నిలిచే ఆయన కవిత్వం చిరస్థాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. డా. మృణాళిని మాట్లాడుతూ.. వినయం, మిత్రతత్వం, విశాల దృక్పథం కలిగిన సిధారెడ్డి ఎన్ని పదవులు చేపట్టినా గర్వానికి తావివ్వని వ్యక్తి అని అన్నారు. ఏ కవితా ప్రక్రియలోనైనా విశిష్టమైన వస్తు, శిల్పాలను సృష్టించగల అరుదైన కవి అని అభివర్ణించారు. ఆచార్య కొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రియలిజం, సరియలిజం, పోస్ట్ మోడర్నిజం ప్రభావాలతో పాటు గుగియాతియాంగో, ఆంటోనియో గ్రామ్షీ వంటి ఆలోచనాపరుల ప్రభావం సిధారెడ్డి రచనల్లో కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ మాండలిక ప్రజాభాషను నిజాయితీగా కవిత్వంలో ప్రతిష్ఠించిన కవి అని కొనియాడారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రాంతీయ ఆధిపత్యాన్ని సిధారెడ్డి ధిక్కరించినప్పటికీ వ్యక్తిగతంగా ఎవరిపట్ల విద్వేషాన్ని పెంచుకోలేదని అన్నారు. ఆయన సాహిత్యం ప్రపంచస్థాయి కవిత్వమని అభినందించారు. ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. దళిత, శ్రామిక, కార్మిక శక్తులే సిధారెడ్డి కవిత్వానికి మూలమని అన్నారు. ప్రజా ఉద్యమాల హృదయ స్పందనగా ఆయన సాహిత్యం నిలిచిందని, విప్లవోద్యమం నుంచి నేటి వరకు నిరంతర సాహిత్య సృజన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ సాహిత్య సెమినార్‌లో 117 మంది రచయితలు పరిశోధనా పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో పాఠ్యపుస్తక రచయిత శ్రీ కృష్ణయ్య, డా. ఎడ్ల కల్లేశ్, శ్రీభాష్యం అనురాధ, జగన్ లకుమల్ల, పి. జంగయ్య, నాలేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, అవసుల భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

యువశక్తికి కాంగ్రెస్ దిక్సూచి పల్లెపహాడ్‌లో ఘనంగా 66వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

జెండా ఎగురవేసి సేవా సంకల్పం..
యువతతో కాంగ్రెస్ బలోపేతానికి ప్రతిజ్ఞ
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..
పల్లెపహాడ్‌లో యూత్ కాంగ్రెస్ ఘన వేడుకలు



ఆత్మకూరు మండలం ఆగస్టు 9 జర్నలిస్ట్ డైరీ..
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో 66వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పల్లెపహాడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపెల్లి నరేష్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యువతను భాగస్వామ్యం చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.
కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పందుల నాగేష్, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అలంశెట్టి తేజ, కమిటీ సభ్యులు గజ్జెల్లి గణేష్, అంబాజీ దుర్గేష్, కాసాబు వేణు, కొత్తపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు. యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ జెండాకు వందనం చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

బంజారా సంస్కృతి మొలకల పండుగ

హాలియా, ఆగస్టు09 జర్నలిస్ట్ డైరీ..
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని, హాలియా పట్టణ కేంద్రంలో లంబాడ (బంజారా) సంస్కృతిలో భాగంగా, బంజారా ఆడపడుచుల అత్యంత పవిత్రంగా జరుపుకునే తీజ్ (మొలకల)పండుగ కార్యక్రమం బంజారా సోదరిమణులు, సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, బంజారా సోదరుల అత్యంత పవిత్రంగా భావించే ఈ పండగ, తీజ్ (మొలకల) పండుగ. ప్రతి సంవత్సరం జులై చివరివారం, ఆగస్టు మొదటి వారంలో జరుపుకుంటారు. పాడి పంటలు, పశుపక్షాదులు, వరుణదేవుడు కృప భూమి మీద నివసించే ప్రతి జీవరాశి పైన ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ బంజారా సోదరి సోదరీమణులు ప్రకృతి దేవతలను పూజిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏహెచ్ఎంసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి తుమ్మల పల్లి, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్, రాజ రమేష్ యాదవ్ ,మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వైస్ చైర్మన్, మున్సిపాలిటీ చైర్మన్ స్థానిక నాయకులు కార్యకర్తలు వీరాభిమానులు తదితరులు హాజరయ్యారు.

గుర్రంపోడులో మిన్నంటిన మన్యం రంజిత్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

గుర్రంపోడు ఆగస్టు 9 : జర్నలిస్ట్ డైరీ..
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర నాయకుడు మన్యం రంజిత్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం ఆయన అభిమానులు, పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంజిత్ యాదవ్ అభిమానులు బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం:పుట్టినరోజు సంబరాల్లో భాగంగా మన్యం రంజిత్ యాదవ్ పలువురు నిరుపేద, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. కొప్పోలు గ్రామానికి చెందిన సుమిత్ర అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది వారి కుటుంబ సభ్యులకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంతటి చంద్రయ్య కుటుంబ సభ్యులకు రంజిత్ యాదవ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీటితో పాటు అనారోగ్య కారణాల వల్ల కాలు కోల్పోయిన చింతపల్లి రాజు కుటుంబానికి కూడా ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమ ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న నాయకుడు మన్యం రంజిత్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గుర్రంపోడు మండల పార్టీ అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు ముసుకు పృథ్వి వెంకటేశులు, తేలుకుంట్ల రవి, నాయకులు ఐతరాజు నాగరాజు, రామకృష్ణ, నరేష్, ఉంగరాల ప్రశాంత్, రజనీకాంత్, పోలే జానయ్య, చిరంజీవి, మణి యాదయ్య తదితర పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు

మిడ్జిల్,ఆగస్ట్ 09, జర్నలిస్ట్ డైరీ..
జడ్చర్ల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అభివృద్ధికి మర్యాదపూర్వకంగా కలిసి, ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ డైనింగ్ హాల్ నిర్మాణానికి అందించిన గొప్ప విరాళానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. భక్తుల సౌకర్యార్థం డైనింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం పట్ల ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీకి భరోసా కల్పిస్తూ, డైనింగ్ హాల్ నిర్మాణంలో మరో స్లాబ్ నిర్మాణానికి కూడా సహకరిస్తానని, మిగిలిన నిర్మాణం పనులను పూర్తిచేసే వరకు తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారం భక్తులందరికీ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

గీత కార్మికుల హక్కుల కోసం గళమెత్తిన చైతన్య యాత్ర

హామీలు అమలు చేయాలి.. గీత కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర నాయకులు

వలిగొండ ఆగస్టు 9 జర్నలిస్ట్ డైరీ..
రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ చేపట్టిన “అమరుల యాదిలో చైతన్య యాత్ర” ఆదివారం వలిగొండ మండలానికి చేరుకుంది. మండల కమిటీ ఆధ్వర్యంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు మద్దెల రాజయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ, రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి, పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు నెలకు రూ. 4,000 పెన్షన్ మంజూరు చేయాలని, వృత్తి నిర్వహణలో ప్రమాదానికి గురైన కార్మికులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, వైన్ షాపుల్లో 25 శాతం వాటా గీత కార్మికులకు కేటాయించాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మండలంలోని ప్రతి గీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచం అందించి ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని, ప్రమాదం జరిగిన వెంటనే ఎక్స్‌గ్రేషియా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాగిరు కిష్టయ్య, జిల్లా కార్యదర్శి జయరాములు, ఆంజనేయులు, మండల కార్యదర్శి పల్సం స్వామి, పబ్బతి మల్లేశం, రేకల లక్ష్మీనారాయణ, కొండూరు అంజయ్య, శ్రీకాంత్, దంతూరి అంజయ్య, లింగస్వామి, గంధమల్ల గోపాల్, మద్దెల సందీప్, గ్రామ సొసైటీ అధ్యక్షులు, సంఘం నాయకులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎడ్ల బండిని ఢీకొన్న ద్విచక్ర వాహనం

అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన యువకుడు

మిడ్జిల్, ఆగస్టు 9, జర్నలిస్ట్ డైరీ..
మిడ్జిల్ మండలం రాణి పేట సమీపంలోని దర్గా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం..
బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన గుడిగానిపల్లి బన్నీ (21) పోలేపల్లిలోని హెటిరో కంపెనీలో నైట్ డ్యూటీ ముగించుకుని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరుగు వస్తుండగా రాణి పేట సమీపంలోని దర్గా వద్ద ముందుగా వెళ్తున్న ఎడ్లబండిని వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో బన్నీకి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి తండ్రి యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎద్దుల బండి రోడ్డుపై నిర్లక్ష్యంగా అటూ ఇటూ తూలుతూ వెళుండగా, అకస్మాత్తుగా నిలిపివేయడంతో వెనుక నుంచి వస్తున్న తన కుమారుడి ద్విచక్ర వాహనం ఎద్దుల బండిని ఢీకొని ప్రమాదం జరిగిందని యాదయ్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు.

ఖేడ్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం

నారాయణఖేడ్,ఆగస్ట్ 9 జర్నలిస్ట్ డైరీ..
ప్రపంచం ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని ఆదివారం నారాయణఖేడ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ తో కలిసి ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..1994 సంవత్సరంలో డిసెంబర్ 23న 160 దేశాలు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం జరుపుకోవాలని సంతకాలు పెట్టడం జరిగిందని,దాదాపు 90 దేశాలలో ఆదివాసి గిరిజనులు 40 కోట్ల మంది ఉన్నారని,తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి గిరిజనుల యొక్క పోరాటం ఏనలేనిది అన్నారు.తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు అన్నారు.మా తాండలో మా రాజ్యమన్న నినాదంతో గిరిజనులు ఉద్యమాలు చేస్తే దానిని గుర్తించి ప్రతి తాండాని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ కె దక్కింది అన్నారు.రోడ్డు లేని తండాలకు రోడ్డు ఏర్పాటు చేశారని,త్రాగడానికి మంచినీరు లేక ఎన్నో కిలోమీటర్ల దూరం నుంచి మంచినీళ్లు తెచ్చుకోలేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి ప్రతి తాండకు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీళ్లు అందించారు అన్నారు.గతంలో గిరిజనులకు 6% రిజర్వేషన్ ఉంటే 10% రిజర్వేషన్ పెంచాడని, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం,సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతిని అధికారికంగా ప్రకటించి,ప్రతి తాండకు భోగ్ బండార్ నిర్వహించుకోవడానికి డబ్బులు ఇచ్చారని, హైదరాబాద్ నడిబొడ్డున బంజారాహిల్స్ లో ఎకరం భూమి సేవాలాల్ మహారాజ్ భవనం,కొమరం భీమ్ భవనాలు నిర్మించడానికి కేటాయించారు అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్,నాయకులు ముజమ్మిల్,ఎస్కి సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,రాజు, నార్యానాయక్, వెంకట్ నాయక్,బాబుసింగ్, సురేష్,రవీందర్, దశరథ్,శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

కొమురం భీమ్ కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు, ఆగస్టు09 జర్నలిస్ట్ డైరీ..

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, ఏఎమ్ సి మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరుడు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం, త్యాగం మనందరికీ ఆదర్శనీయమన్నారు. జల్,జంగల్,జమీన్' కోసం ఆయన చేసిన ఉద్యమం నేటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. అనంతరం జరిగిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు పిలుపునిస్తూ,"దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో,ప్రజాసేవలో యువత మరింత చురుకుగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, 10వ వార్డ్ కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ ఖాదర్,కృష్ణా నాయక్, మానయ్య,యాట నరసింహ, రాజశేఖర్,ఉప సర్పంచ్ సురేష్ నాయక్, మెకానిక్ బాబా,శ్రీశైలం,శివ, మహేష్, కుమార్ గౌడ్, మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,పట్టణ ముఖ్య నాయకులు,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

ఘనంగా నిర్వహించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్

తలకొండపల్లి, ఆగస్టు 09,జర్నలిస్ట్ డైరీ..

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఆదివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్, గణేష్, గట్టుప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గౌడ్ నవీన్ గౌడ్ రాంపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ శివ సురేష్ గణేష్ పురుషోత్తం సుధాషన్ సురేష్ ఆంజనేయులు కుమార్ జగదీష్ మహేష్ సాయి తేజ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సాయి సన్నిధిలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

భక్తిశ్రద్ధలతో బాబా దర్శనం.. వేద ఆశీర్వచనం అందుకున్న కమిషనర్

ఆలయ కమిటీ చైర్మన్ మంచిగంటి ధనంజయ ఆధ్వర్యంలో ఘన స్వాగతం.

చింతపల్లి, ఆగస్టు 9 జర్నలిస్ట్ డైరీ..

చింతపల్లి సాయి సన్నిధికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు విచ్చేసి శ్రీ సాయిబాబా వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి కమిషనర్‌కు వేద ఆశీర్వచనం అందజేశారు.అనంతరం కమిషనర్ హనుమంతరావు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచిగంటి ధనంజయ ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు, పూజారులు కమిషనర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచిగంటి ధనంజయ ఆలయ విశేషాలను, సాయి సన్నిధిలో కొనసాగుతున్న కార్యక్రమాలను కమిషనర్‌కు వివరించారు. అనంతరం ఆలయ పూజారులు, నిర్వాహకులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా సత్కరించారు.



Navabharat Co-operative Urban Bank Ltd
Dr. A.S. Rao Nagar, Hyderabad Estd. 1999

Balance Sheet as on 31.03.2026 — **Form A**

	Schedule No.	As on 31.03.2026 (Current Year)	As on 31.03.2025 *(Previous Year)*
Capital & Liabilities			
Capital	1	26688403	10677519
Reserves and Surplus	2	73556381	19301570
Deposits	3	352284532	304812110
Borrowings	4		
Other Liabilities and Provisions	5	26181492	16744296
Total		**478710808**	**351535495**
Assets			
Cash and balances with Reserve Bank of India	6	17595607	3887359
Balances with banks and money at call and sh	7	56545787	60033977
Investments	8	103112905	83112905
Advances	9	211480315	192677132
Fixed Assets	10	55985034	1864336
Other Assets	11	33991161	9959786
Total		**478710808**	**351535495**
Contingent Liabilities	12	7911253	7911253
Bills for collection			

Profit and loss Account for the year ended on 31.03.2026 — **Annexure I - Form B**

	Schedule No	Year ended on 31.03.2026 (Current Year)	Year ended on 31.03.2025 (Previous Year)
Income			
Interest earned	13	61828296	39621263
Recoveries in BDWO		31829606	15796080
Other Income	14	350509	265712
Total		**94008411**	**55683055**
Expenditure			
Interest expended	15	22271552	21536852
Operating Expenses	16	16302806	11374617
Provisions & Contingencies	17	13084762	19606380
Total		**51659120**	**52517849**
Profit/Loss			
Net profit/loss (-) for the year		42349291	3165206
Profit/loss (-) brought forward		6821	3176478
Total		**42356112**	**6341684**
Appropriations: Profit is allocated and transferred to:			
Provision for NPAs reversed/tr.to PL			3176478
Statutory Reserve as per Section 45(3)(a) of TCS Act 1964			791301
Proposed Dividend as per section 45(3)(c) of TCS Act 1964			2267083
Provisions for Standard Assets			100000
Balance carried over to Balance Sheet		42356112	6821
Total		**42356112**	**6341684**
Significant Accounting Policies	18		
Notes on Accounts	19		

For and on behalf of the Board of Directors of Navabharat Co-operative Urban Bank Ltd.

Srinath. Dy. CEO — N R Mohan Rao Vice Chairman — Ch Ratnajee Rao Director

Place: Hyderabad
Date: 21.06.2026

As per Audit of even date
For Ramesh & Co.,
Chartered Accountants
FRN: 002979 S

D Krishna Arjuna Rao
Partner
Mem No.028963
27.06.2026

Note: Bank's Website may be seen for Schedules, Accounting Policies, Notes on accounts, disclosures and Certificates and Reports issued by Statutory Auditors.

Navabharat Co-operative Urban Bank Ltd.,

H.No.1-19-72/12/101, Brindavan Colony, Dr.A S Rao Nagar, Hyderabad 500 062

Notice: Bank's General Body Meeting (GBM) will be held at 09.30AM on 23.08.20262 at Bank's premises, H.No.1-19-72/12/101, Brindavan Colony, Dr.A S Rao Nagar, Hyderabad. Agenda and other details may be perused at Bank's Notice Board. Members are requested to attend the GBM

Chief Executive Officer.
Dated : 04.08.2026

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

బిజినెస్

బంగారం ధరలపై బిగ్ న్యూస్..
ఇదే జరిగితే ధరలు భారీగా పెరిగే ఛాన్స్.. అసలు లెక్క ఇక్కడే ఉంది..

బంగారం ప్రియులకు బ్యాడ్ న్యూస్. గోల్డ్ రేట్లు భారీగా పెరుగుతూ వస్తోన్నాయి. ఈ వారం ప్రారంభం నుంచి ఒక్కసారిగా ఊపందుకుంటూ వస్తోన్నాయి. దీంతో రానున్న రోజుల్లో మరింత పెరగనున్నాయనే అంచనాలు ఆర్థిక నిపుణుల నోట వినిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధరలు భారీగా పెరగటంతో దేశంలో కూడా దాని ప్రభావం కనిపించింది. ఈ వారంలో బంగారం ధరలు ఏకంగా 6 శాతం మేర పెరిగాయి.ఈ ఏడాది జనవరిలో బంగారం ధరలు ఆల్‌టైం రికార్డ్ స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత ఇప్పుడు ఈ వారంలో అత్యధిక పెరుగుదలను చవిచూశాయి. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి క్రమంలో బంగారంలోకి పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో ధరలు పెరగడానికి ఆ పరిణామం దోహదపడుతుంది. అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఇంకా స్పష్టత రాకపోవడం, ఆర్థిక వృద్ధిపై ఆందోళనలు కూడా ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.ఇక యూఎస్ డాలర్ విలువలో మార్పులు కూడా పసిడి ధరలు పెరగడానికి కారణంగా ఆర్థిక నిపుణులు వెల్లడిస్న?న్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లు బంగారంపై

ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సెప్టెంబర్‌లో కొత్త వడ్డీ రేట్లను ఫెడ్ ప్రకటించనుంది. దీంతో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది పెట్టుబడి వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఫెడ్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు ఉంటే డాలర్ బలహీనపడుతుంది. దీంతో బంగారం ధరలు పెరిగే అవకాశముంది. డాలర్ విలువ పెరిగితే గోల్డ్ రేట్లు తగ్గుతాయి. అదే డాలర్ పడిపోతే రేట్లు పెరుగుతాయి. ఒకవేళ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై వెనక్కి తగ్గితే డాలర్ బలపడే అవకాశముంది. ఇదే జరిగితే బంగారం ధరలు కాస్త తగ్గే ఛాన్స్ ఉంటుందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఒకవేళ డాలర్ పడిపోతే గోల్డ్ రేట్లు 4380 డాలర్లకు చేరుకోవచ్చని అంటున్నారు.ప్రస్తుతం దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,52,350 వద్ద కొనసాగుతుండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,39,650 వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే శనివారం రూ.1090 మేర పెరిగాయి. ఇక వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. కిలో సిల్వర్ ధర రూ.2.45 లక్షల వద్ద ట్రేడవుతోంది.

ఐఫోన్ 17 ధరలు పెరగనున్నాయా?

యాపిల్ ఐఫోన్ 17 సిరీస్ ధరలు ఆగస్టు 10 నుంచి పెరిగే అవకాశం ఉందని చైనీస్ సోషల్ మీడియాలో ఫిక్స్‌డ్ ఫోకస్ డిజిటల్ అనే టెక్ లీకర్ పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా మెమరీ, స్టోరేజ్ చిప్‌ల ధరలు పెరగడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ల విస్తరణతో మెమరీ చిప్‌లకు డిమాండ్ పెరిగి, సరఫరాపై ఒత్తిడి ఏర్పడటం వల్ల హార్డ్‌వేర్ తయారీ వ్యయాలు పెరిగాయి. ఈ ప్రభావం ఇప్పటికే యాపిల్ ఉత్పత్తులపై కనిపిస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన చికెన్ ధరలు

తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. గత నెలలో రూ.300 వరకు చేరిన ధరలు ఇప్పుడు గణనీయంగా పడిపోయాయి. బోనాల పండుగ సందర్భంగా తెలంగాణలో చికెన్ అమ్మకాలు పెరిగాయి. హైదరాబాద్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.240, డ్రెస్సెడ్ చికెన్ రూ.212గా ఉంది. విజయవాడలో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.250, డ్రెస్సెడ్ చికెన్ రూ.223గా ఉంది. గుంటూరులో కిలో చికెన్ రూ.280, కడప, మార్కాపురం జిల్లాల్లో రూ.260గా ఉంది. అలాగే, కోడిగుడ్ల ధరలు కూడా తగ్గాయి. ఒక్కో గుడ్డు రూ.6-7 మధ్య పలుకుతోంది.

వెండి ధర రూ.200కు చేరొచ్చు: కియోసాకి

ప్రముఖ ఆర్థిక రచయిత రాబర్ట్ కియోసాకి వెండి ధరలపై తన అంచనాలను మరోసారి వెల్లడించారు. ప్రస్తుతం రికార్డు స్థాయిల్లో ఉన్నప్పటికీ, వెండిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ జనాభాలో 40% కలిగిన మూడు ప్రభుత్వాలు భవిష్యత్ అవసరాల కోసం వెండిని భారీగా నిల్వ చేస్తున్నాయని, ఇది సరఫరా-డిమాండ్ అంతరాన్ని పెంచుతోందని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్లు, సోలార్ ప్యానెల్స్ వంటి వాటిల్లో వెండి వినియోగం పెరగడం, సరఫరా పరిమితంగా ఉండటం వల్ల భవిష్యత్‌లో ధరలు ఔన్స్‌కు 200 డాలర్లకు చేరవచ్చని కియోసాకి అభిప్రాయపడ్డారు.

స్పోర్ట్స్

బంగ్లాదేశ్ పర్యటనపై అనిశ్చితి..

కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ..!

భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేసిన బంగ్లాదేశ్ తో వన్డే సిరీస్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. కొత్తగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ఆగస్టులోనే టీమిండియా బంగ్లా పర్యటనకు వెళ్లాలి. కానీ, ఇప్పటివరకూ బీసీసీఐ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇరుదేశాల బోర్డుల మధ్య సఖ్యత లేకపోవడం, భద్రతపరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం అనుమతి కోరనుంది బీసీసీఐ.బంగ్లాదేశ్ పర్యటన విషయంలో భారత బోర్డు సొంతంగా నిర్ణయం తీసుకోలేదని ఇండియా టుడేతో బీసీసీఐ ప్రతినిధులు చెప్పారు. బంగ్లాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ద్వైపాక్షిక సిరీస్ నిర్వహణకు సిద్ధంగా ఉన్నందున కేంద్రం అనుమతి తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. బంగ్లాదేశ్ పర్యటన విషయంలో మేము కేంద్రం అనుమతి తీసుకుంటాం. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చాకే నిర్ణయం ప్రకటిస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు మేముగా ఏ నిర్ణయం తీసుకోలేం. ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌కు టీమిండియాను పంపాలా? వద్దా? అనేదానిపై ఏమీ ఆలోచించలేదు. అయితే.. త్వరలోనే ప్రభుత్వాన్ని సంప్రదిస్తాం. సిరీస్ విషయమై బంగ్లా బోర్డు మాకు లేఖ రాసింది. ఇప్పటికైతే ఇరుదేశాల బోర్డులు నిత్యం టచ్‌లోనే

ఉన్నాయి' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

భద్రతకు హామీ..

సంపన్నమైన భారత క్రికెట్ నియంత్రణ మండలితో సంబంధాలు పునరుద్ధరణ కోసం బంగ్లాదేశ్ బోర్డు(బీజడీ) తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. భారత్‌లో టీ20 వరల్డ్‌కప్ ఆడేది లేదని బెట్టుచేసి చివరకు వేటుకు గురవ్వడంతో బుద్ధి తెచ్చుకున్న బీసీబీ.. ద్వైపాక్షిక సిరీస్‌కు సిద్ధమంటోంది. టీమిండియా వస్తే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని బంగ్లా క్రికెట్ బోర్డు సెక్యూరిటీ కమిటీ చైర్మన్ సయీద్ ఇబ్రహీం అహ్మద్ అన్నాడు. భారత జట్టుతో సిరీస్ జరిపేందుకు తాము ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోబోమని సయీద్ పేర్కొన్నాడు.షెడ్యూల్ ప్రకారం నిరుడు జూన్‌లో టీమిండియా వన్డే సిరీస్ కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లాలి. కానీ, అంతర్గత సంక్షోభం కారణంగా పర్యటన వాయిదా పడింది. దాంతో, షెడ్యూల్‌ను ఈ ఏడాది(2026) సెప్టెంబర్‌కు మార్చారు. కానీ, బంగ్లాలో హిందువులపై హింస, దాడులు.. ఐపీఎల్ నుంచి పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించడం వంటివి ఇరుబోర్డుల మధ్య దూరాన్ని పెంచాయి. దానికి తోడు.. ఇండియాలో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేయడం ద్వారా బంగ్లాదేశ్ బోర్డుకు, బీసీసీఐకి మధ్య అంతరం మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో.. ఆర్థికంగా నష్టపోయిన తమ బోర్డుకు ఊతమిచ్చేందుకు సెప్టెంబర్‌లో తమదేశానికి టీమిండియా వస్తే బాగుండని బీసీబీ కోరుకుంటోంది. అందుకే.. బీసీబీ భద్రతా కమిటీ ఛైర్మన్ సయీబ్ భద్రత కల్పించేందుకు మేము సిద్ధమని ప్రకటించాడు.

బీసీసీఐ, భారత మేనేజ్‌మెంట్‌తో అంతరం లేదు..

-ఆటగాళ్ల పురోగతిపై చర్చిస్తూనే ఉంటాం..!

భారత క్రికెటర్లు తరచూ గాయపడడం, త్వరగా కోలుకోకపోవడం జట్టు కూర్పును దెబ్బతీస్తున్నాయి. ఆటగాళ్లు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటుండడంతో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దాంతో, బీసీసీఐ అత్యవసర సమీక్షకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బీసీసీఐ, భారత మేనేజ్‌మెంట్‌తో తమకు సత్సంబంధాలే ఉన్నాయని, తరచూ మాట్లాడుకుంటామని లక్ష్మణ్ వెల్లడించాడు.ఇటీవల కాలంలో విదేశీ పర్యటనకు భారత ఆటగాళ్లు అందుబాటులో ఉండడం లేదు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరిన వాళ్లు.. త్వరగా కోలుకోవడం లేదు. పునరాగమనం చేసినా మళ్లీ గాయాలతో సీఓఈ గూటికి చేరుతున్నారు. దాంతో, సీఈఓకి బీసీసీఐ, సెలెక్టర్ల మధ్య అంతరం ఏర్పడిందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఈఓ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ స్పందిస్తూ.. కమ్యూనికేషన్ గ్యాప్ లేనేలేదని స్పష్టం చేశాడు.'భారత మేనేజ్‌మెంట్(మహిళలు, పురుషుల జట్లు), స్పోర్ట్స్ సైన్స్ మెడిసిన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, సెలెక్టన్ కమిటీల మధ్య పరస్పర పహకారం చాలా బాగుంది. ఎలాంటి అవాంతరాలు లేవు. సీఓఈలో ఆటగాళ్లు కోలుకోవడం ఆసల్యం అవుతుంటే.. అసలు ఏం జరుగుతోంది? అనేది చీఫ్ సెలెక్టర్, హెడ్‌కోచ్‌లతో మాట్లాడిన అవసరముంది. కోలుకుంటున్న క్రికెటర్లు శ్రీలంక సిరీస్‌లో ఆడేందుకు సిద్ధంగా లేరు. రికవరీ అనేది ఆటగాళ్లు, జట్టుకు సంబంధించినది. కాబట్టి.. మా మధ్య చర్చ జరుగుతూనే ఉంటుంది' అని లక్ష్మణ్ పేర్కొన్నాడు.

సిరాజ్ హ్యాట్రిక్ సిక్సర్లు..
వామప్ మ్యాచ్‌లో టీమిండియా జయభేరి

శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు వామప్ మ్యాచ్‌లో జయబేరి మోగించింది. దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) భారీ శతకంతో కోలుకున్న టీమిండియా ఆపై ఆల్‌రౌండ్ షోతో ప్రత్యర్థిని వణికించింది. లంక 2006 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేయగా.. స్వల్ప ఛేదనలో యశస్వీ జైస్వాల్(61), శుభ్‌మన్ గిల్(44)లు మెరిశారు. ఆఖరి ఓవర్లో సిరాజ్(32 నాటౌట్) హ్యాట్రిక్ సిక్సర్లు బాదడంతో 6 వికెట్ల తేడాతో టీమిండియా గెలుపొందింది.మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో తొలి రోజు తేలిపోయిన భారత జట్టు అద్భుత విజయం సాధించింది. దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) అజేయ శతకానికి రవీంద్ర జడేజా(61) హాఫ్ సెంచరీ తోడవ్వగా భారీ స్కోర్ కొట్టిన టీమిండియా.. మూడో రోజు 357/6 వద్దే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి.. శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. 6 పరుగుల ఆధిక్యంతో

ఆట మొదలెట్టిన లంక ఎక్స్ఐ .. 200/6 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

లంక నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(61), కెప్టెన్ శుభ్‌మన్ గిల్(44)లు శుభారంభమిచ్చారు. రిషభ్ పంత్(28), ధ్రువ్ జురెల్(17)లు విఫలైమనా.. జడేజా(22), సిరాజ్(32 నాటౌట్)లు బ్యాట్ ఝుళిపించారు. దాంతో, గిల్ సేన6 వికెట్ల తేడాతో లంకను చిత్తు చేసింది.

ఆదుకున్న జడ్డూ, పడిక్కల్

రెండు టెస్టుల సిరీస్‌కు సన్నాహక మ్యాచ్‌లో భారత జట్టు ఆదిలో తడబడినా చివరకు నిలబడింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా(142 నాటౌట్) భారీ శతకంతో రెచ్చిపోయాడు. కేఎల్ రాహుల్(41), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్.. ఆఖరి ఓవర్ వరకూ క్రీజునంటుకుపోయాడు.మానవ్ సుతార్(41) సైతం గొప్పగా ఆడడంతో టీమిండియాను ఆలౌట్ చేయాలనుకున్న లంక బౌలర్ల ఆశలు ఆవిరయ్యాయి. ఓవర్‌నైట్ స్కోర్ 357/6తో రెండో రోజు ఆటను ముగించిన భారత్.. మూడోరోజు తొలి బంతికి ముందే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన లంక 363-8 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

వెండితెరను వణికించేందుకు రాబోతున్న మీర్జాపూర్.. ట్రైలర్ వచ్చేది ఆరోజే!

భారతీయ ఓటీటీ చరిత్రలో సరికొత్త సంచలనాలు సృష్టించి, ప్రేక్షకులను విపరీతంగా అలరించిన మోస్ట్ పాపులర్ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'మీర్జాపూర్' ఇప్పుడు బిగ్ స్క్రీన్ పైకి దూసుకొస్తోంది. ఓటీటీ నుంచి నేరుగా వెండితెరపైకి అడుగుపెడుతున్న ఈ భారీ చిత్రం 'మీర్జాపూర్: ది మూవీ' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.కాగా, సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్లేందుకు మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ ట్రైలర్‌ను ఆగష్టు 11న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సోషల్ మీడియాలో అభిమానుల ఉత్సాహం తారస్థాయికి చేరింది. కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డు పండిట్ (అలీ ఫజల్) మరియు అందరితో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మున్నా భయ్యా (దివ్యేందు) వంటి ఐకానిక్ పాత్రలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. కేవలం డిజిటల్ స్క్రీన్‌లకే పరిమితం కాకుండా, ఈసారి ఏకంగా వెండితెరపై పవర్-ప్యాక్డ్ యాక్షన్‌తో సరికొత్త రికార్డులు సృష్టించేందుకు ఈ ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 4న కేవలం థియేటర్లలో మాత్రమే విడుదల కానుంది.

అనిల్ రావిపూడి క్రేజీ ప్లాన్..

-వెంకీ-కళ్యాణ్ రామ్ చిత్రంలో క్రేజీ మాస్ సాంగ్!

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి హీరో కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ మల్టీస్టారర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. గతంలో 'గుంటూరు కారం' సినిమా కోసం వేసిన ప్రత్యేకమైన హౌస్ సెట్‌లో వెంకటేష్, కళ్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టిలపై ఓ అదిరిపోయే సాంగ్‌ను అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాష్ కుమార్ ఈ మాస్ నంబర్‌కు అదిరిపోయే ట్యూన్ అందించారు.ఈ భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను వచ్చే సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి 'జనవరి 13 విడుదల' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎస్ క్రియేషన్స్, సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ సినిమాను నిర్మిస్తుండగా, జీ స్టూడియోస్ కూడా భాగస్వామ్యం వహిస్తోంది. నవంబర్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని దర్శకుడు అనిల్ రావిపూడి ప్లాన్ చేశారు.

నానికి జోడీగా?

'లెనిన్'తో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది పూణే వయ్యారి భాగ్యశ్రీ బోర్సే. దీంతో ఈ అందాలభామకు అద్భుతమైన అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ అగ్ర హీరో శివకార్తికేయన్ సరసన 'సెయోన్' సినిమాలో నటిస్తూ భాగ్యశ్రీ బోర్సే బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం టాలీవుడ్ అగ్ర హీరో నాని హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'బ్లడీ రోమియో' చిత్రంలోనూ కథానాయికగా భాగ్యశ్రీ బోర్సే పేరునే పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. సంప్రదింపులు కూడా జరిగాయని, త్వరలోనే దీనిపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తున్నది. మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నారు. అక్టోబర్ నుంచి చిత్రీకరణ మొదలు కానున్న ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే

సినిమా ఆఫర్లు లేవని ట్రోలింగ్..

-అదిరిపోయే రిప్లై ఇచ్చిన కీర్తి!

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' చిత్రంలో కీర్తి సురేష్ ఓ స్పెషల్ సాంగ్ చేస్తుండటంపై కొద్ది రోజులుగా నెట్టింట చర్చ జరుగుతోంది.ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ మహిళా ఇన్‌స్టాగ్రామ్ యూజర్ కీర్తి సురేష్‌ను విమర్శిస్తూ వీడియో పోస్ట్ చేసింది. కెరీర్‌లో సరైన పాత్రలు రాకపోవడం వల్లే కీర్తి ఈ స్పెషల్ డ్యాన్స్ నంబర్ చేస్తోందని, అంతేకాకుండా ఇది తెలుగు చిత్రం కాకుండా కన్నడ సినిమా అంటూ తప్పుగా మాట్లాడింది. ఆ వీడియోపై స్పందించిన కీర్తి సురేష్ ఎలాంటి సీరియస్ కామెంట్స్ చేయకుండా తనదైన శైలిలో ఫన్నీగా కౌంటర్ ఇచ్చారు. "వేరా లెవెల్ పోస్ట్ ఇది! కానీ చిన్న కరెక్షన్. నాని నటిస్తోంది తెలుగు సినిమా, కన్నడ కాదు" అంటూ తమిళంలో సరదాగా రిప్లై ఇచ్చి ట్రోలర్స్‌కు చెక్ పెట్టారు. ప్రస్తుతం ఈ కామెంట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

ట్రైలర్ వచ్చేది ఆరోజే!



రవితేజ నటిస్తున్న ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా 'ఇరుముడి' ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన టైటిల్ కావడంతో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. తండ్రీకూతుళ్ల అనుబంధం, ఆధ్యాత్మిక అంశాల కలబోతగా కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'ఇరుముడి కట్టు' అనే అయ్యప్ప భక్తి ప్రధాన పాటతో పాటు ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది.ఈ నెల 12న భీమవరంలో జరిగే వేడుకలో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో రవితేజ రెండు పూర్తి భిన్నమైన అవతారాల్లో కనిపిస్తున్నారు. కూతురిని అమితంగా ప్రేమించే తండ్రిగా రవితేజ పాత్ర తీవ్ర భావోద్వేగాలు, సంఘర్షణతో సాగుతుందని..ఇప్పటివరకు ఆయన ఈ తరహా పాత్రలో నటించలేదని మేకర్స్ తెలిపారు. ప్రియాభవానీశంకర్, సాయికుమార్, బేబీ నక్షత్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: శివ నిర్వాణ.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465